


ఎక్స్‌క్యూజ్ మీ........ వినయంగా పిలిచాడు సుబ్బారావు

టిక్కెట్ కలెక్టర్ తలతిప్పిచూసి "యస్" అన్నాడు.

"రేపు రాత్రికి మద్రాసుకి ఓ "బెర్తుకావాలి సార్...." అడిగాడు.

"రేపు రాత్రికి మద్రాసుకి రిజర్వేషన్ కావాలా! ఎల్లుండి రాకపోయావా? యిచ్చేవాడిని ఈ రోజొచ్చి రేపటికి కావాలంటే ఎలా దొరుకుయనుకున్నావు.

"కొంచెం రిజిష్టర్ చూసి చెప్పండి సార్ ........!" రిక్వెస్టు చేశాడు సుబ్బారావు.

లోపల "ఫోన్" రింగయింది. టి.సి ఫోనెత్తి "హల్లో....చీరాల రైల్వేస్టేషన్...." అన్నాడు.

".... .... .... ...."

ఎమ్.పీ.గారి పిఏగారా! నమస్కారమండీ ....ఆ....ఆ....ఈ రాత్రికా. హైదరాబాద్‌కా అలాగే వుంచుతాను, అప్లికేషన్ పంపించండి ఫోన్ పెట్టేశాడు టి.సి.

"సార్...." పిలిచాడు సుబ్బారావు.

"ఉండవయ్యా, అవతల ప్యాసెంజరు వస్తుంది. కుర్చీ మీద తగిలించివున్న కోటు తొడుక్కొని గేటు దగ్గరకెళ్ళాడు టి.సి

తలెత్తి బోర్డు చూశాడు సుబ్బారావు. రిజర్వేషన్ అండ్ ఎంక్వయిరీస్ అని వుంది. తను వచ్చి అరగంటయింది. రిజర్వేషన్ వుందో లేదో తెలియలేదు. పదినిముషాల తర్వాత టి.సి వచ్చాడు. గేటు దగ్గిర కలెక్టు చేసిన టిక్కెట్టుకి చిల్లులు పొడుస్తూ "ఊ.... అన్నాడు.

"రేపు మద్రాసుకి....!"

ఫోన్ మోగింది టిసి ఫోన్ తీసి "హల్లో, చీరాల రైల్వేస్టేషన్" అన్నాడు.

".... .... .... .... ...."

"రామ్మూర్తిబాబుగారా....తిరుపతికి రెండు బెర్తులు. అలాగే సార్, పంపించండి" ఫోన్ పెట్టేశాడు. మళ్ళీ ట్రింగ్ ట్రింగ్ మంది.

సుబ్బారావు కడుపు భగ్గు భగ్గుమంది.

"హల్లో! ఆ....ఏంటీ మీఅన్నయ్యవొచ్చాడా సరే ఏం చెయ్యమంటావు. డ్యూటీ ఎగ్గొట్టి ఏరా "భామ్మర్దీ" అనాలా?

"........ .... .... ...."

ఫోన్ చేసింది టిసి భార్యని అర్థమయింది సుబ్బారావుకి.

"ఆ....కోడికూరా! నేను టి.సి.ననుకున్నావా, పోర్టరుననుకున్నావా? మీ అన్నయ్యకి నూకలిచ్చి పంపించు. ఎక్కడున్నా దొంగ కోడిని పట్టుకొస్తాడు. పెట్టేయ్" విసురుగా ఫోన్ పెట్టేశాడు.

ఒకాయన గబగబా వచ్చి సుబ్బారావుని

పక్క-కినెట్టి "ఏమండోయ్ ఒంగోలు ప్యాసెంజరు ఎన్నిగంటలకి" అని భయంకరంగా అరిచాడు. ఆ అరుపికి టీసి కుర్చీలోంచి కిందపడబోయి తమాయించుకున్నాడు. సుబ్బారావు కర్ణభేరి పగిలిపోయిుందేమో అనుకొని చెవులు గట్టిగా మూసుకున్నాడు.

"అట్లా అరవకపోతే చిన్నగా అడగలేవూ! రంకెవేపినట్లు చెప్పాడు టీ.సి.

"ఒంగోలు ప్యాసెంజరు ఎన్నిగంటలకి.... అడిగాడాయన చిన్నగా!

"ఇప్పుడే వెళ్ళిపోయింది"

వెళ్ళిపోయిందా, ఎందుకని అంత తొందరగా ఎట్లా వచ్చి వెళ్ళింది?"

అడిగి చెబుతాలే! విసుగ్గా అన్నాడు టి.సి.

గొణుక్కుంటూ వెళ్ళాడాయన. ఫోన్ మోగింది.

"హల్లో....చీరాల........

"సరే తర్వాత వస్తానులే!" వెళ్ళిపోయాడు పెద్దాయన.

"సార్ రేపు మద్రాసుకి" దీనంగా అడిగాడు సుబ్బారావు.

ఫోన్ మోగింది. సుబ్బారావుకి మండింది. పళ్ళు పటపటా కొరుక్కున్నాడు.

"ఉష్....!" అని చూపుడు వేలిని మూతికి ఆనించి సైగగచేశాడు టి.సి. పళ్ళుకొరకటం మానేశాడు సుబ్బారావు.

"హల్లో! ఏ ఎస్సెమ్‌గారా....ఆఁ హౌరా ఎక్స్‌ప్రెస్ అరగంట లేటా?" సరే" ఫోన్ పెట్టేశాడు.

"ఏందయ్యా పళ్ళు కొరుకుతున్నావు ఏంటీ సంగతీ" అడిగాడు సుబ్బారావుని.

„అబ్బే. పళ్ళు కొరకలేదు సార్....వక్కపొడి నవులుతున్నానంతే" నసుగుతూ "రేవయి ఐదేళ్ళ యువకుడు.

"హాయ్....దీపక్! రండీ....లోపలకిరండి" ఆనందంగా ఆహ్వానించాడు టికెట్ కలెక్టర్ ప్రశాంత్. చుట్టూతిరిగి లోపలికివచ్చి "టిసి" పక్కనున్న కుర్చీలో కూర్చున్నాడు దీపక్.

"చెప్పండి....!" అన్నాడు ప్రశాంత్.

"ఏముంది సార్ చెప్పటానికి మీరు ఈ మధ్య మా షాప్‌కి రావటం మానేశారు."

"అవును దీపక్....కుదరటంలేదు. ఈ వారం అంతా "డే" డ్యూటీలే నెక్స్ట్‌వీక్ నైట్ డ్యూటీస్ వస్తాయి....అప్పుడు వస్తాలెండి.... అన్నాడు ప్రశాంత్.

"అయ్యా! రేపు మద్రాసుకి...." భయపడుతూనే అడిగాడు సుబ్బారావు.

సుబ్బారావు వైపు చూసి వుండమన్నట్లు సైగచేసి "ఏంపని మీదొచ్చారు. చెప్పండి" అడిగాడు దీపక్‌ని.

# ముక్కోటికి

# పి.యస్.రామచంద్రుడు

సుబ్బారావుకి ఏడుపొచ్చింది. అసలు ఖాళీ వుందా, లేదా? రిజిస్టరుచూసి చెబితే బావుంటుంది అనుకున్నాడు. టీసి ఫోన్‌పెట్టి పెదవులు తుడుచుకున్నాడు.

"రిజర్వేషన్‌ఫాం యిస్తారా?" అడిగాడు సుబ్బారావు.

"ఉండవయ్యా. రిజిస్టర్ చూస్తొద్దూ....!"

"బాబూ....హౌరా ఎన్నిగంటలకి" అప్పుడే వచ్చిన ఓ పెద్దాయన అడిగాడు "టీసి"ని.

"తొమ్మిదిన్నరకి....!"

"కృష్ణా ఎక్స్‌ప్రెస్సూ...."

హైదరాబాద్ వెళ్ళేదా, తిరుపతి వెళ్ళేదా? అడిగాడు టీసి.

"రెండూ చెప్పండి!"

"ఇంతకీ మీరెక్కడికెళ్ళాలండీ?" అసహనంగా అడిగాడు సుబ్బారావు.

"రైలు పట్టాలుదాటీ "విఠల్ నగర్" వెళ్లాలి!" చెప్పాడాయన, జుట్టుపీక్కున్నాడు టీసి, పళ్ళునూరబోయి ఆపేశాడు సుబ్బారావు.

రాత్రి మద్రాసుకి....!"

రిజిస్టర్ తీసి చూడబోయాడు టి.సి.

ఫోన్‌మోగింది. సుబ్బారావుకి తల జిల పుట్టింది.

"హల్లో!....ఆ....నేనే మాట్లాడేది. ఎవరూ రామారావా....రాత్రి ఎనిమిది గంటలకి "పీకాక్" బార్‌లో పార్టీనా! సరే....వస్తాన్లే"

"సార్....రేపు మద్రాసుకి....!" అడిగాడు సుబ్బారావు.

"మాస్టరుగారండీ, మరేమో నేనూ మా ఆడోళ్ళు నెల్లూరెల్లాలండీ. రైలుబండి ఎన్ని గంటలకండీ, ఎక్కడాగుద్దండీ, టికెట్టెంతండీ...." అడిగాడు అప్పుడే వచ్చిన లుంగీ అతను.

"తొమ్మిదిన్నరకి హౌరా ఎక్స్‌ప్రెస్‌వుంది. మిగతా వివరాలు ప్రక్కన అడిగితే చెబుతారు విసుగ్గా చెప్పాడు టి.సి.

"హల్లో! ప్రశాంత్‌గారూ గుడ్‌మార్నింగ్ "టిసీ"ని విష్ చేశాడు, జీన్స్ వేసుకున్న ఇర

'ఏంలేదుసార్....వూరికేవచ్చాను. మిమ్మల్నేం డిస్టర్బ్ చేయటంలేదు గదా?" అన్నాడు దీపక్.

"అబ్బే ఆదేంకాదు." పోర్టర్‌ని పిలిచి టీ తెమ్మని చెప్పాడు.

ఫోను ట్రింగ్ ట్రింగ్ మంది.

సుబ్బారావు మనస్సు "కుయ్యో, కుయ్యో" అంగి

"హల్లో....ఆ ఏంచేసీగోల. మీఅన్నయ్య కోడికూర తెచ్చాడా? క్యారేజ్ పంపటమెందుకు పన్నెండు గంటలకి నేనే వస్తానులే. బావమరిదితో కలిసి భోంచేయాలి గదా. ఖర్మ" ఫోన్ పెట్టేసి "మైసిన్సియర్ అడ్వైజ్ టుయూ మిస్టర్ దీపక్ డోంటు గెట్ మ్యారీడ్" అన్నాడు.

"అయ్యా! తెనాలికి రైలెక్కడుందండీ?" అడిగాడో రైతు.

"ఇప్పుడు ఒంగోలులో వుంది. ఇంకో గంటలో యిక్కడుంటుంది" చెప్పాడు

ప్రశాంత్.

పకపకా నవ్వాడు దీపక్ సుబ్బారావు నవ్వలేదు. రైతు కూడా నవ్వి పది రూపాయలు ప్రశాంత్ కిచ్చి" తెనాలికి ఓ టిక్కెట్టివ్వండి అని అడిగాడు.

జుట్టు పీక్కున్నాడు ప్రశాంత్. పదిరూపాయలు తిరిగి యిచ్చి" పక్క బుకింగ్ క్లర్కుంటాడు వెళ్ళు" అని అరిచాడు పెద్దగా.

సుబ్బారావు దడుచుకున్నాడు ఆ అరుపులకి. పోర్టర్లు నలుగురు పరుగెత్తుకొచ్చారు." ఏమయిదంటూ.....!"

"నా బొందయింది. పోండి?" మళ్ళి అరిచాడు టి.సి. ప్రశాంత్.

"మీది చాలా రిస్కీజాబ్ సార్....!

అన్నాడు దీపక్.

"కాస్తేమిటండీ....వచ్చే వాళ్ళకి సమాధానం చెప్పాలి. ఫోన్‌కాల్స్ అటెండ్‌కావాలి ఈలోగా ట్రయిన్ వస్తే గేటు దగ్గిర టిక్కెట్లు కలెక్టుచేయాలి. మళ్ళి యిక్కడికి రాగానే మామూలే. చూస్తున్నారుగా."

"ఓ రిజర్వేషన్ ఫారం యివ్వండి....!' పద్దెనిమిదేళ్ళ అమ్మాయి వచ్చి అడిగింది.

ఫాంయిచ్చాడు ప్రశాంత్. ఫిలప్ చేసి యిచ్చింది ఆమె. ఇనిషియల్ వేశాడు. టిక్కెట్ తెచ్చుకుంది. కన్‌ఫర్మ్ చేశాడు.

"ఏమిటయా....నీ లీలా....కృష్ణా" పాటందుకున్నాడు సుబ్బారావు.

అర్థం కాలేదు దీపక్‌కి. "ఎవరతను పాట పాడుతున్నాడు. ఓపావలా యిచ్చి పంపిద్దామా ప్రశాంత్‌ని అడిగాడు.

కడుపులో ఒంకుల కత్తి పెట్టి గిరగిరా తిప్పినట్లు ఫీలయాడు సుబ్బారావు. "యూసీ మిస్టర్ ప్రశాంత్, ఐకేమ్ హియర్ బై సెవెన్ తర్టీ. నౌది టైమ్ యీజ్ నైన్ ఫార్టీఫైవ్, ఇంతవరకు నాకు మీరు సమాధానం చెప్పలేదు. అసలు రేపురాత్రి మద్రాసుకి బెర్తులున్నాయా లేవా?" గట్టిగా అడిగాడు.

"44"రిజిస్టర్ చూశాడు ప్రశాంత్. 9వతా. రాత్రికి సర్కార్ ఎక్సుప్రెస్ 15బెర్తులు ఫిలప్ అయిపోయాయి. "లేవయ్యా, అన్నీ అయిపోయినయి, వచ్చేనెల తొమ్మిదో తారీఖుకి కావాలంటే యిస్తాను" దీపక్‌ని చూసినవ్వాడు

దీపక్ జాలిగా సుబ్బారావుని చూశాడు

"అయితే హైదరాబాద్ టుమద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో చూడండి అడిగాడు సుబ్బారావు.

పోర్టరుటీతీసుకొచ్చాడు. దీపక్, ప్రశాంత్ టీ తాగారు సుబ్బారావుకి ఆవేశమొచ్చింది. ఒంట్లోంచి వేడిసెగలు. ముక్కులోంచిపొగలు బయలు దేరినయి. బలవంతాన కంట్రోలు చేసుకున్నాడు.

హైద్రాబాద్ టూ మద్రాసు రిజిస్టర్ చేతికి తీసుకున్నాడు ప్రశాంత్.

ఫోను మోగింది. టెలిఫోన్ కనిపెట్టిన వాళ్ళని హారిబుల్‌గా తిట్టుకున్నాడు సుబ్బారావు

హల్లో....

— — అలాగే ఫోన్ పెట్టేసి దీపక్‌కి చెప్పాడు ఎక్స్ మినిస్టర్‌గారు. రేపు మద్రాసు వెళ్లాలట.

గతుక్కుమన్నాడు సుబ్బారావు. అన్యాయం సార్ అన్నాడు దీనంగా.

ఆయనకి ఫస్టుక్లాస్‌లేవయ్యా చెప్పాడు ప్రశాంత్.

అమ్మయ్య అనుకున్నాడు సుబ్బారావు

హౌరా ఎక్సుప్రెస్ దడదడమని మోతలు చేస్తూ వచ్చి ఆగింది. ప్రశాంత్ లేచి కోటు వేసుకొని బయటికి వెళ్లాడు.

దీపక్ సుబ్బారావుని జాలిగా చూసి వెళ్లిపోయాడు.

పది నిముషాల తరువాత వచ్చి హైద్రాబాద్ టు మద్రాసు రిజిస్టరు చూసి తొమ్మిదో తారీఖు ఖాళీ లేదు అని చెప్పాడు ప్రశాంత్.

సార్ ట్రయిన్ రాత్రి ఒంటిగంటకి కదా వచ్చేది. పదవ తారీఖు లిస్టు చూడాలి....గుర్తు చేశాడు సుబ్బారావు.

పరవాలేదే అన్నట్లు సుబ్బారావుని చూసి ఒక బెర్తు వుంది అన్నాడు

ఎవరెస్టు శిఖరం ఎక్కినంత ఆనందమేసింది సుబ్బారావుకి. ఫాం తీసుకొని పూర్తి చేసి, ఇనిషియల్ వేయించి బుకింగ్ కౌంటర్ దగ్గర కొచ్చాడు. కృష్ణా ఎక్స్‌ప్రెస్ వచ్చేటయమేమో. భయంకరమయిన క్యూ వుంది. క్యూలో దూరి టిక్కెట్ తీసుకునే సరికి పదకొండయింది. రిజర్వేషన్ కౌంటర్ దగ్గరకొచ్చేసరికి గంట గణ గణమని మ్రోగింది.

కోటు తొడుక్కుని బయటి కెళ్లాడు టీసి. సుబ్బారావుకి టెంపరేచర్ పెరిగింది. పేషెన్సు చచ్చిపోయింది. ఈ బాధపడేకన్నా. ఏ ట్రావెల్ ఏజంటునో పట్టుకొనిరిజర్వేషన్ సంపాదిస్తే హాయి అనుకున్నాడు.

అరగంట తర్వాత తాపీగా వచ్చాడు ప్రశాంత్. కూడా ఓ అందమయిన అమ్మాయి వుంది ఆ అమ్మాయిని పక్కన కూర్చోబెట్టుకుని సరదాగా మాట్లాడుతున్నాడు.

సార్.... ఐగాట్ ది టిక్కెట్. మీరు రిజర్వేషన్ కన్‌ఫర్మ్ చేస్తే మీకు చాలా ఋణపడి వుంటాను. అన్నాడు సుబ్బారావు.

పురుగుని చూసినట్లు చూశాడు సుబ్బారావుని ప్రశాంత్. చూడండి రమగారూ. నేనేమయినా రావణాసురుడినా? పది చేతులుండటానికి. ఎన్ని పనులని చూడాలి.

నిజమేనండి! మీలాంటిసిన్సియర్ అండ్ హార్డ్ వర్కర్సు పది మంది వుంటే చాలు ఇండియన్ రైల్వేస్ చాలా బాగుపడతాయి. అన్నట్లు నాపనేం చేశారు. చిరునవ్వుతో అడిగింది రమ.

చూస్తాను. ఎల్లుండి రాత్రికి కదా?

అవునండీ....

ఫాం ఫిలప్‌చేసి తనే వెళ్లి టికెట్ తెచ్చాడు ప్రశాంత్.

సుబ్బారావుకి కోపమొచ్చింది సార్ నా టిక్కెట్టు అన్నాడు.

లంచ్‌టైమ్. డోన్ట్ డిస్టర్బ్‌మీ అన్నాడు తిరిగి రమతో కబుర్లాడుతూ

అంతే నంటరా? అడిగాడు సుబ్బారావు

ముమ్మాటికీ అంతే గోటు హెల్. అండ్ కమ్ ఆఫ్టర్ టూ

సుబ్బారావు పోర్టర్‌ని పిలిచి టీసి ఇంటి అడ్రసు తీసుకొని నేరుగా యింటి కెళ్లాడు. టిసి భార్యని పిలిచి ఏమండీ, మీవారు భోజనానికి రానని చెప్పమన్నారు. అన్నాడు

ఎందుకని వస్తానని నాకు ఫోన్‌లోచెప్పారు గదా!

నాకు తెలియదండీ, ఇంటికి రానని చెప్పమన్నారు. ఆవిడగారు వదిలేట్లు లేరండిపాపం జాలిగా ఆమెని చూస్తూ చెప్పాడు

ఆవిడగారా. ఎవరావిడ! అయోమయంగా అడిగింది

రమ అండీ!

రమా? రమెవరు? టిసిగారి భార్యగారి అన్నయ్యగారు అడిగాడు సుబ్బారావుని.

నా కెందులెండి. ఆయన చెప్పమన్నది చెప్పాను. వస్తానండీ అని చెప్పినేరుగా తనింటికి వెళ్లి భోజనంచేసి తిరిగి స్టేషన్‌కి వచ్చాడు సుబ్బారావు.

ఎంట్రన్స్‌లో ఎదురయి కావలించుకున్నాడు ప్రశాంత్. నీకు రిజర్వేషన్ కన్‌ఫర్మ్ చేశానని చెప్పి నెత్తిమీద బొప్పి తడుముకున్నాడు

●

డిపెండెంట్

క్లాసులో ఇంగ్లీషు మాస్టారు "డిపెండెంట్". "ఇండిపెండెంట్" అనే పదాలకు ఉదాహరణలతో ఇలా వివరిస్తున్నారు.

రామూ, నువ్వు ఇప్పుడు మీ తల్లిదండ్రులమీద ఆధార పడ్డావ్, కాబట్టి నువ్వు డిపెండెంట్. అదే పెద్దయ్యాక నీ కాళ్ళ మీద నువ్ నిలబడితే ఇండిపెండెంట్ చెప్పారు.

"లేదుసార్, పెద్దయ్యాక పెళ్ళాంమీద ఆధార పడాలి గనుక అప్పుడూ డిపెండెంటే సార్" చెప్పాడు రాము